# ఎస్ఎంఎస్ చేస్తే ఫిర్యాదులపై తక్షణ సమాధానం

## కలెక్టర్ వినూత్న ప్రయోగం

ప్రజలు తాము ఇచ్చిన ఫిర్యాదుల స్థితిగతులను గురించి తెలుసుకునేందుకు ఒక కొత్త ఒరవడికి జిల్లా కలెక్టర్ వి.అనిల్‌కుమార్ శ్రీకారం చుట్టారు. తమ ఫిర్యాదు వివరాలను ఎస్ఎంఎస్ చేసి తక్షణం సమాధానం తెలుసుకునే ఏర్పాటు చేశారు.

(వివరాలు 2లో)

# 'ఎస్ఎంఎస్' చేస్తే ఫిర్యాదులపై తక్షణ సమాధానం

(మొదటి పేజీ తరువాయి)

దీని వల్ల దూర ప్రాంతాలకు చెందిన ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావాల్సిన ఇబ్బందులుండవు.

**ఎస్ఎంఎస్ ఎలా చేయాలంటే..**

**సోమవారం ఫిర్యాదుల దినోత్సవంలో ఎస్ఎంఎస్ ద్వారా పరిష్కారం**

కోరేవారు సెల్ నెంబర్ 9490092277కు ఎస్ఎంఎస్ చేసి వెంటనే ఏ అధికారి వద్ద తమ ఫిర్యాదు పెండింగ్‌లో ఉంది, పరిష్కార స్థితిగతులేమిటనే వివరాలు తెలుసుకోవచ్చు.

ఫిర్యాదుదారులు తమకు కేటాయించిన రసీదు నెంబర్‌తో ఎస్ఎంఎస్ చేస్తే ఫలితం ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదు ఏ స్థితిలో ఉన్నదో జిల్లా కార్యాలయానికి వచ్చి తెలుసుకునే అవసరం లేకుండా తాము ఉన్న చోటు నుంచే తెలుసుకోవచ్చునని వివరించారు.

**అధికారులు తక్షణం స్పందించాలి**

అధికారులు తమకు అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల దినోత్సవానికి జిల్లా అధికారులందరూ తప్పకుండా హాజరు కావాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అదేవిధంగా కచ్చితమైన సమాచారంతో ఫిర్యాదుల దినోత్సవానికి ఉదయం 9.45 గంటలకు జిల్లా అధికారులందరూ హాజరు కావాలన్నారు. ఒకవేళ తమ కింది స్థాయి అధికారిని పంపితే వారికి తమ శాఖ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పారదర్శకంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.